

6లో

## తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో అధికారం ఖాయం




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 25 డిసెంబర్ 2025 | పేజీలు : 10


# వైభవంగా అయుత చండీయాగ మహోత్సవము



ముఖ్యఅతిథిగా పీఠాధిపతి శ్రీ పుష్పగిరి శంకరాచార్య జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీమదభినవోద్దండ విద్యా శంకర భారతీ మహాస్వామి

అయుత చండీయాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనపల్లి హనుమంతరావు

శ్రీ లలితా పరమేశ్వరి ఆలయ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మ

2లో







# శివ్వంపేటలో కోదండ రామాలయం దేవాలయాల దుస్థితి

2లో



## పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం




## వెల్దుర్తి మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా రంగీ కృష (కిట్టు) ఎంపిక

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 24**
వెల్దుర్తి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా జలాల్పూర్ గ్రామ సర్పంచ్ రంగీ కృష? (కిట్టు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండలంలోని 12 మంది బిఆర్ఎస్ సర్పంచులు ఆయనకు సంపూర? మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.అలాగే సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులుగా రంగారెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రంగీ కృష? మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని, సర్పంచుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఉప్పు లింగాపూర్ సర్పంచ్ వంచ భూపాల్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, జగ్గ అశోక్, మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్, రామయ్యపల్లి సర్పంచ్ పావని, అందులపల్లి సర్పంచ్ చందన, అరెగూడెం సర్పంచ్ చైతన్య, వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్, శెట్టిపల్లి సర్పంచ్ శేఖర్, యశ్వంతరావుపేట సర్పంచ్ మల్లేశం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయుత చండీయాగ మహోత్సవము

**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 24**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఉన్న శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగం మూడో రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగాయి. ఉదయం అమ్మవారి మహాపూజతో పాటు ఆవాహిత స్థాపిత దేవతా పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మూలమంత్రాలుగా శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ రుద్ర చండీ హవనాలు భక్తుల సమక్షంలో ఘనంగా చేపట్టారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఠాధిపతి శ్రీ పుష్పగిరి శంకరాచార్య జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీమదభినవోద్దండ విద్యా శంకర భారతీ మహాస్వామి వారు హాజరై భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం అష్టావధాని బ్రహ్మ శ్రీ ముత్యంపేట గౌరీశంకర శర్మ రచించిన శ్రీ లలితా పరమేశ్వరీ స్తోత్రం మరియు శ్రీ లలితా ప్రపత్తి గ్రంథాలను జగద్గురువులు ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది.
అలాగే శ్రీమతి కొరిడె హరిణాపవన్ గారిచే గేయరామాయణం హరికథా గానం భక్తుల మనసులను హత్తుకుంది. యాదగిరిగుట్టకు చెందిన శ్రీ వీర ప్రతాప మారుతీ భజన మండలి వారి నామసంకీర్తనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక నాదాలతో మార్మోగాయి.
సాయంత్రం ప్రదోష పూజ, మహామంత్ర పుష్పం, మంగళ నీరాజనం వంటి ప్రత్యేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి కృపతో జన్మించిన చిన్నారులకు తులాభారం కార్యక్రమం నిర్వహించడం భక్తులను విశేషంగా ఆకర్షించింది.
ఈ కార్యక్రమాల్లో మైనంపల్లి హనుమంతరావు, చిట్కుల మహిపాల్ రెడ్డి, నర్సారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ అయుత చండీయాగాన్ని తూప్రాన్ శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు...

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.**

**యేసు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి. నిర్మల జగ్గారెడ్డి.**




**కొండాపూర్ ప్రజా జ్యోతి**
క్రైస్తవ సోదరులు అత్యంత పవిత్రతతో జరుపుకునే క్రిస్మస్ పండుగ నాడు ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాలకు చర్చిలకు, క్రైస్తవ సోదరులకు కేకులను పంపించారు. యేసుక్రీస్తు దీవెనలు దైవజనులపై ఉండాలని, ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలన తెలియజేశారు.
ప్రతి గ్రామానికి కేకులు పంపిణీ చేసిన జనరల్ సెక్రెటరీ నరసింహులు
టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ మండల అన్ని గ్రామాలలో కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నర్సింలు గ్రామ గ్రామానికి కేకులు పంచి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.



# శివ్వంపేటలో కోదండ రామాలయం
# దేవాలయాల దుస్థితి

## పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 24:**
శివ్వంపేట గ్రామంలో ఉన్న ప్రముఖ దేవాలయాలైన కోదండ రామాలయం, శివాలయం దుస్థితి గ్రామ ప్రజలను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. నిత్య దూపదీప నైవేద్యాలు లేకుండా కనీస సంరక్షణ కూడా లేని స్థితిలో ఈ దేవాలయాలు దర్శనమిస్తున్నాయి.
కోదండ రామాలయంలో ధ్వజస్తంభం పడిపోయి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ మరమ్మత్తులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోంది అని స్థానికులు అంటున్నారు, దేవాలయంలో పూజారి లేకపోవడంతో భక్తులు స్వయంగా గర్భగుడిలోకి ప్రవేశించాల్సిన పరిస్థితి నెలకొంది. రోజువారీ శుభ్రపరిచే పనులు లేక గర్భగుడి అంతా దుమ్ము ధూళితో నిండిపోయింది.గత పాలకులు శ్రీరామ కళ్యాణం సందర్భంగా మాత్రమే దర్శనమిచ్చి,ఆ తర్వాత దేవాలయాల వైపు తిరిగి చూడలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక శివాలయం వద్ద ఎస్సీ వాడ నుంచి వచ్చే మురికి కాలువ నేరుగా దేవాలయం ముందే ఉండటం తీవ్ర అభ్యంతరకరంగా మారింది.మురికి నిరు తొక్కుకుంటూ గుడిలోకి ప్రవేశించాల్సి రావడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.
గ్రామంలో ఇటీవల నిర్మితమైన రెండు గురుపీఠాలకు ఆదాయం ఉండటంతో పూజారులు అందుబాటులో ఉండగా, రామాలయం,శివాలయాలకు ఆదాయం లేకపోవడంతో పూజారులు లేరన్న విషయం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఈ విషయాలన్నింటినీ నూతనంగా ఏర్పడిన గ్రామ పాలకులు గమనించి, తక్షణమే కోదండ రామాలయాన్ని,శివాలయం దేవస్థానాలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

మనోహరాబాద్, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) మండలంలోని నూతనంగా సుమారు 25 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు పనులను బుధవారం నూతన,గత పాలకవర్గ సభ్యులు కలిసి ప్రారంభించారు. మనోహరబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో గత పాలకవర్గం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఆమోదం తెలిపి ఎన్నికల కోడ్ పడడంతో పనులు నిలిచిపోగా నూతన పలకవరం ఏర్పడగానే వారి ఆధ్వర్యంలో సర్పంచ్ రాజనర్సింహ ఉప సర్పంచ్ రామ్ రెడ్డి మాజీ సర్పంచి ప్రభావతి పెంటయ్య కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం గుండ్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా

### నాలుగు పర్యాయాలు తనను వార్డు సభ్యులుగా ఎన్నుకున్నందుకు రుణపడి ఉంటా



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 24 మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా అదే గ్రామానికి చెందిన బోళ్ల సదానందమును గ్రామ ప్రజలు వరసగా నాలుగు పర్యాయాలుగా ఎన్ను కోవడం జరి గింది,మొదటిసారి 2006 సంవత్సరంలో గొర్రె వెంకట్ రెడ్డి సర్పంచ్ గా ఉన్న సమయంలో వార్డు సభ్యులుగా, రెండవసారి 2013 సంవత్సరంలో లింగంపల్లి మంజుల శివయ్య సర్పంచిగా ఉన్న సమయంలో వార్డు సభ్యులుగా, మూడవసారి 2019 సంవత్సరంలో శ్రీనివాస్ యాదవ్ సర్పంచ్ గా ఉన్న సమయంలో వార్డు సభ్యులుగా,నాలుగవసారి 2025 సంవత్సరంలో పెంజర్ల మమత నరసింహ యాదవ్ సర్పంచ్ గా ఉన్న సమయంలో కూడా వార్డు సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది,ఈ సందర్భంగా వరసగా గెలుపొందుతున్న వార్డు సభ్యులు బోళ్ల సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకధాటిగా నాలుగు పర్యాయాలు భారీ మెజారిటీతో గెలిపించిన గుండ్లపల్లి గ్రామస్తులకు రుణపడి ఉంటానని,ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ స్థానికులకు ఎటువంటి ఆపద వచ్చినా ఆపద్బాంధవుడుగా నిలుస్తానని బోళ్ల సదానందం అంటున్నారు ఈ విజయం తనపై మరింత బాధ్యతను మించిందని వాడు ప్రజల్ని కాకుండా గుండ్లపల్లి లో ఏ సమస్య వచ్చినా తను ముందుండి పరిష్కరిస్తారని ఈ సందర్భంగా అన్నారు,

# ఉపాధి హామీ కూలీలకు అన్నం పెట్టే వీ బీజీ రామ్ జీ బిల్లును వెంటనే రద్దుచేయాలి

## కెవిపి ఎస్. జిల్లా ఉపాధ్యక్షుడు కోటరీ నర్సింలు



కల్హేర్ 24. డిసెంబర్ ప్రజా జ్యోతి కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి నూతనంగా తీసుకొచ్చిన వీ బిజి రామ్ జీ బిల్లును రద్దు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగానే ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి రాముని పేరుతో బిల్లు తీసుకొచ్చిందని ఆరోపించారు. దేవుని పేరుతో కోట్లాదిమంది ప్రజల ఉపాధిని కాల రాసిందన్నారు.కూలీలకు చెల్లించే నిధులను ఎవరు చెల్లించాలనే స్పష్టత లేదన్నారు. జాబుకార్డుల రేష్నలైజేషన్ పేరుతో ఇప్పటికే కోట్లాదిమంది ఉపాధి కూలీల జాబుకార్డులను తొలగింపు ప్రక్రియ ప్రారంభించిందన్నారు.వి బీజ రామ్ జీ అనే సాధారణ పథకాన్ని తీసుకురావాడాన్ని ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు వ్యతిరేకించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా గిరిజనులు, దళితులు, బలహీన వర్గాలు, పేద ప్రజలకు లబ్ది చేకూర్చిందని అన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా ఉపయోగపడిన ఉపాధి హామీ చట్టం కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.ఏడాదికి 100 రోజులు పని దినాలు కల్పించాలని చట్టంలో ఉండగా నూతన పథకంలో 125 రోజులకు పొడిగించామని మభ్యపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. ఆర్థిక లోటుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాష్ట్రాలు ఉపాధి హామీ పథకం నిధులను చెల్లించకపోతే ఉపాధి పనులే ప్రమాదంలో పడే ప్రమాదం ఉందన్నారు.దేశ ప్రజల ఉపాధికి తూట్లు పొడిచి, కోట్లాదిమంది పేద ప్రజల ఉపాధి దెబ్బ తీయడమే బీజేపీ చెబుతున్న దేశభక్తా అని ప్రశ్నించారు.దేశ ప్రజలు జాతిపిత అని పిలిచే మహాత్మా గాంధీ పేరును సైతం తొలగించి దేశ ప్రజలను అవమానించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీని గాడ్సే హత్య చేస్తే గాడ్సే వారసులైన ఆర్ఎస్ఎస్,బిజెపిలు తిరిగి చట్టానికి మహాత్మాగాంధీ పేరును తొలగించి మరోసారి హత్య చేశాయని మండిపడ్డారు.కొత్త చట్టంలో పనికి హామీ లేకపోవడంతో పాటు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా ఉందన్నారు. కార్పొరేట్లకు బ్యాంకుల లోటి చేస్తున్న దొంగలకు లక్షల కోట్ల రూపాయలు ఆయతీల రూపంలో చెల్లిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు కేవలం లక్ష కోట్ల రూపాయలు చెల్లించలేమని చెప్పడం దుర్మార్గమని విమర్శించారు. కోట్లాదిమంది ఉపాధి కూలీల పొట్టను కొట్టే విధంగా నూతనంగా తెచ్చిన వి బి జి రామ్ జీ పథకాన్ని రద్దుచేసి గతంలో అమలు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్, గణపతి అంబేద్కర్ పూలే సెవ సమితి డివిజన్ అధ్యక్షులు యస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహణ.. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



కల్హే ర్. 24. డిసెంబర్ట ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్లో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులపై మరి వాటి ఖర్చులు ఉపాధి హామీ ద్వారా లబ్ది పొందిన లబ్దిదారుల యొక్క పూర్తి వివరాలు వాళ్ళకి ఎలా లబ్దిచేకూరింది అనే వివరాలపై పూర్తి సమాచారాన్ని ఆడిట్ వారికి సమర్పించాలని ఆడిట్ కి సంబంధించిన అధికారులు ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్ళినప్పుడు వారికి పూర్తి సహాయ సహకారాలు ఉపాధి హామీ కూలీల ద్వారా తెలుసుకుంటారు. ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు కల్హేర్ ఎంపిడిఓ మహేశ్వర్ రావు తెలిపారు. బుధవారం కల్హేర్లో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ బృందం సభ్యులకు రికార్డులు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ వేణు మాధవ్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

నారాయణఖేడ్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని బంజారా భవన్ , మంగల్ పేట్ బస్ స్టాండు దగ్గర)లో మహిళలకు మగ్గం వర్క్ లో నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నామని డిసెంబర్ 26-2025నుండి ప్రారంభంబిస్తామని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంస్థ డైరెక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. శిక్షణకు వచ్చే మహిళలకు (19 సం నిండి ఉండి 45 సం లోపు) మధ్యాహ్నం భోజనం కూడా ఉంటుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కేంద్రప్రభుత్వం నుండి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది ,మరియు ఉచిత మగ్గం వర్క్ టూల్ కిట్ ఇవ్వబడునన్నారు..కావలసిన ధ్రువపత్రాలు: 1.రేషన్ కార్డ్ జిరాక్స్ 2.ఆధార్ కార్డ్ జిరాక్స్ 3.10త్ క్లాస్ మెమో జిరాక్స్, 4. నాలుగు పాస్పోర్ట్ సైజు ఫొటోస్. 5.బ్యాంక్ అకౌంట్ వివరాలు. 6.క్యాస్ట్ ,ఇన్కమ్ ధ్రువపత్రాలు(ఓల్డ్ /న్యూ) అప్లికేషన్ చివరి తేదీ: 25.12.2025 పూర్తి వివరాలకు, 9346267191, 9490103390 నెంబర్ ల లో సంప్రదించగలరన్నారు.









## బ్యాడ్మింటన్ డబుల్‌లో ప్రతిభ చాటిన మిస్బా... పాలిటెక్నిక్ ఇంటర్ డిస్టిక్ లెవెల్ పోటీలలో ద్వితీయ స్థానం

**ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 24,,,,**
రామాయంపేట పట్టణం చెందిన షేక్ మిస్బా జిల్లాస్థాయి పాలిటెక్నిక్ ఇంటర్ డిస్టిక్ పోటీలలో సంగారెడ్డి లో జరిగిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో డబల్ స్లో తోటి క్రీడా కారినితో కలిసి ఐదు మ్యాచ్లో నాలుగు మ్యాచ్లు గెలిచి ఫైనల్లో ద్వితీయ స్థానం పొందింది. గతంలో ఎటువంటి అనుభవం లేకున్నా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఎస్.కె హైవద్ కుమార్తె అయిన మిస్బా ఈ విజయం సాధించడం పట్ల యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు వ్యక్తం చేశారు మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ నాగరాజు కోచ్ వినయ్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సర్పంచ్ కు సన్మానం

**రాయికోడ్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామ పంచాయతీ కీ మొదటిసారిగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన తమ్మలి రాజు (ముదిరాజ్) అధిక మెజార్టీ తో గెలుపొందిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తిరుమల శ్రీకాంత్ శాలువా, పూలమాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నా ప్రియమైన మిత్రుడికి ఈ గొప్ప విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సర్పంచుగా నీ ప్రయాణం అద్భుతంగా సాగాలని గ్రామాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని, నీ నాయకత్వంలో గ్రామం అభివృద్ధి చెందడం ఖాయమని ఈ కొత్త ప్రయాణంలో నీకు అభినందనలు చేస్తున్నాని అన్నారు.




# గ్రామ పాలనలో పక్షపాతం లేకుండా..
# న్యాయం, నిజాయితీగా నిర్వహిస్తా..






### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో అభివృద్ధి చేస్తా

### గ్రామ ఊరి చరిత్రలో మరువలేని గుర్తిండిపోయేలా పనులు చేస్తా

### గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తా

### ప్రతీ వీధి, ప్రతీ వార్డు, ప్రతి ఇంటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తా

### పేరూర్ గ్రామ నూతన సర్పంచ్ గుడన్నా గారి కమలమ్మ స్పష్టం



మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 24 : విధులు నిధులు గ్రామ పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తానని మెదక్ మండలం పేరూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గూడాన్న గారి కమలమ్మ స్పష్టం చేశారు. బుధవారం ప్రజాజ్యోతి ప్రతినిధి తో ఆమె మాట్లాడుతూ 1450 జనాభా కలిగిన గ్రామం లో మంచినీటి సరఫరా కోసం రెండు ట్యాంకులు ఉన్నాయన్నా రు.అవసరం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చెపడు తానన్నారు.విధిలైట్లు బిగిస్తామన్నారు. ఆసరా పిన్షన్ లు పోస్టాపీస్ ద్వారా చెల్లించడం జరుగుతుంది అని తెలిపారు. పశువులు, మేకలు, గేదెలు వంటివి అనారోగ్యం భారిన పడినపుడు వాటిని చికిత్స నిమిత్తం పక్క గ్రామమైన మాచవరం పశువైద్య శాలకు రెండు కిలోమీటర్లు దూరం తీసుకెళ్లాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అయన సహకారంతో వైద్యం ఇక్కడే జరిగేలా కృషి చేస్తానన్నారు.
పంచాయితీలకు నూతన పాలక వర్గాలు వచ్చాయి. పల్లెపల్లెన పండుగ వాతావరణంలో కోలువు దీరాయి. ఇటీవల మూడు విడుతల వారీగా జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు గత సోమవారం సమావేశాలు నిర్వహించారు. వీటిని నిర్వహించే బాధ్యతలను ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ లకు పదవీ బాధ్యతలు అప్పగించారు.
డిసెంబర్ 22 నుంచి ఐదేళ్ళ పాటు ఈ పాలక వర్గాలు అధికారంలో ఉంటాయి. కాగా మెదక్ జిల్లాలో మొత్తం 320 గ్రామ పంచాయితీలు ప్రమాణ స్వీకారం గుర్తుండి పోయేలా పలువురు సర్పంచ్ లు ప్రత్యేక ఏర్పాట్లను కూడా చేసుకున్నారు. కాగా గ్రామ పంచాయితీల వద్ద సర్పంచ్ లు వారి సోంత ఖర్చులతో భోజనాలు కూడా ఏర్పాటు చేశారు. ఇట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాలోని పండుగ వాతావరణంలో జరుపుకోవడం విశేషం. కాగా సర్పంచ్ లు బాధ్యతలు స్వీకరించారు.

### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా. సర్పంచ్ కమలమ్మ

ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పేరూర్ గ్రామ సర్పంచ్గా ఎన్నికైన కమలమ్మ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజానీకానికి రుణపడి ఉంటానని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యం అని ఆమే పేర్కొన్నారు. ఆదర్శగ్రామంగా పేరూర్ గ్రామాని తీర్చిదిద్దడమే తన సంకల్పమని తెలిపారు.

### 309 ఓట్ల మెజార్టీ తో గెలిపించారు

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో 872 ఓట్లు పోలింగ్ కాగా తనకు 548 ఓట్లు, ప్రత్యర్థి రామన్న గారి విజయ కు 239 ఓట్లు రాగా ప్రత్యర్థి పై ప్రజల మద్దత్తు తో 309 ఓట్ల మెజార్టీ తో గెలుపొందినట్టు పేర్కొన్నారు. గ్రామం లో 8 వార్డు లకు గాను 7 వార్డు లు తమ మద్దత్తు దారులు గెలుపొందగా ఏకగ్రీవంగా వెల్మకన్నే అనిల్ ను ఉప సర్పంచ్ ఎన్నుకున్నామన్నారు.

### సంతానం...... ముగ్గురు

కుమార్తె అరుణ, కుమారులు ఇరువురు సురేష్, రాజబాబు లు ఉన్నారు. కుమార్తె అరుణ వివాహం కాగా అత్త వారింట్లో గృహిణిగా ఉంది. పెద్ద కుమారుడు సురేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా విధులు చేపడుతున్నాడు. చిన్న కుమారుడు రాజబాబు, తన భర్త రాములు వ్యవసాయం చూసుకుంటారని పేర్కొన్నారు.ఇది వరకు సర్పంచ్ లుగా చేసినటువంటి పెద్దల సలహాలతో గ్రామాన్ని సమిష్టి కృషి తో స్థానిక ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అంచలంచేలుగా అభివృద్ధి పథం వైపు తీసుకెళ్తానంటుంది నూతన సర్పంచ్ గూడన్న గారి కమలమ్మ

# రెండేళ్లలోనే కాంగ్రెస్ పతనం ఖాయం.. మళ్ళీ వచ్చేది మన రాజ్యమే: మాజీమంత్రి

## రెండేళ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారు: హరీష్ రావు

## నర్సాపూర్‌లో గులాబీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం

## ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే

**నర్సాపూర్ డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన పతనం దిశగా సాగుతోందని, మరో రెండేళ్లలో ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. బుధవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోని సాయి కృష? గార్డెన్‌లో నిర్వహించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల 'ఆత్మీయ సమ్మేళన సభ'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి ఆయన నూతన ప్రజాప్రతినిధులకు శాలువాలతో సన్మానించి, దిశానిర్దేశం చేశారు.






### ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు

ఈ సందరరేగా హరీష్ రావు మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి రెండు ఏళ్లు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. హంగులు, ఆరాటోలు తప్ప క్షేత్రస్థాయిలో జరిగిన అభివ ృద్ధి శూన్యం. కాంగ్రెస్ గారడీ మాటలను నమ్మి మోసపోయామని ప్రజలు ఇప్పటికే దుమ్మెత్తి పోస్తున్నారు. రాబోయే రెండేళ్లలో 'కాంగ్రెస్ పతనం కావడం గ్యారంటీ.. తిరిగి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం' అని ధీమా వ్యక్తం చేశారు.

### 4,000 మంది సర్పంచుల విజయం ప్రజల తీం

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, గ్రామాల్లో గులాబీ జెండా రెపరెపలాడటం ఆ పార్టీ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,000 మందికి పైగా మన పార్టీ మద్దతుదారులు సర్పంచులుగా గెలవడం సామాన్య విషయం కాదు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై విరక్తి చెంది, మన పార్టీనే నమ్ముతున్నారని అని గుర్తు చేశారు.

### ప్రజాప్రతినిధులకు సన్మానం

ప్రజల పక్షాన నిలబడి పోరాడిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులను హరీష్ రావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజ్జాపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ

## ఈనెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి : కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

## సామాజిక సమానత్వం కోసం కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు

**సంగారెడ్డి , డిసెంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ కుటుంబంపై దాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు బుధవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు. సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చివేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనను పూర్తిగా అగ్రవరా?ల దాడిగానే భావిస్తున్నామని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు.
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలనిఅధికారులకు ఆయన సూచించారు. ఈ ఘటనను





ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి, శాంతియుత వాతావరణంలో జీవించాలని కమిషన్ చైర్మన్ కోరారు. ఈ సందరరేగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈనెల 30వ తేదీన సజ్జాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డేను అధికారికంగా నిర్వహించాలని జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించారు. సివిల్ హక్కుల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెరగాలని తెలిపారు. అంతకుముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు, కోహిర్ మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర, బాలికల వసతి గ ృహాలను ఆకస్మికంగా సందర్శించారు. వసతి గ ృహాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, భద్రత ద ృష్ట్యా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ వివరంగా ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందరరేగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చదువుపై ద ృష్టి సారించి, పదో తరగతిలో జిల్లాకు వంద శాతం ఉత్తీర?త సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. సంక్షేమ వసతి గ ృహాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం కోహిర్ మండలంలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని కమిషన్ చైర్మన్, సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబుకు అధికారిక లాంఛనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం, న్యాయం, సామరస్యాన్ని కాపాడటమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కమిషన్ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ,ఇంచార్జ్ డిపిఓ జానకిరెడ్డి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, షెడ్యూల్ కులాల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో అధికారం ఖాయం

## సర్పంచులు బాధ్యతగా పనిచేస్తే మంచి గుర్తింపు

### రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 24** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదంతో భారత రాష్ట్ర సమితి అధికారం చేపట్టడం ఖాయమని రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు,మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని శివ్వంపేట,కౌడిపల్లి, కొల్చారం ,నర్సాపూర్,హత్నూర, వెల్దుర్తి,మండలాల్లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచులకు నర్సాపూర్ శివారులోని సాయి కృష్ణ గార్డెన్స్ లో బుధవారం నాడు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచులు బాధ్యతగా పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందని, గ్రామాలు కూడా మరింత అభివృద్ధి చెందుతాయని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే సర్పంచులుగా పెద్ద ఎత్తున గెలుపొందడం శుభ పరిణామం అన్నారు, మరోసారి కూడా ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి అధికారం అప్పగిస్తారని హరీష్ రావు అన్నారు,పది సంవత్సరాల కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, ప్రస్తుతం సమస్యలు పరిష్కారం కాక,ప్రజలందరూ అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు,అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు,నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని మండలాలు 10 సంవత్సరాలసంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని హరీష్ రావు అన్నారు,హరీష్ రావు,కేటీఆర్, నాయకత్వంలో ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజానీకం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు, ఈ సందర్భంగా గెలుపొందిన కొత్త సర్పంచులను, ఉపసర్పంచ్ లను,వాడు సభ్యులను,హరీష్ రావు,సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు,జిల్లాలోని భారీ మెజార్టీతో గెలుపొందిన ఏదుల్లాపూర్ సర్పంచ్ కల్హూరి హనుమంతరావును ప్రత్యేకంగా అభినందిస్తూ,సన్మానించిన హరీష్ రావు,సునీత లక్ష్మారెడ్డి,శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్,రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి,ఎంపీపీ మాజీ అధ్యక్షులు కల్హూరు హరికృష్ణ,మాజి జెడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు వై,రమణ గౌడ్,చంద్రశేఖర్, సార రామా గౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్,వైస్ చైర్మన్ మొహీనుద్దీన్,పార్టీ ముఖ్య నేతలు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,భూపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,సత్యం గౌడ్,పంబాల బిక్షపతి,జ్ఞానేశ్వర్ గుప్తా, తదితరులు ఉన్నారు,

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ 17 నారీ సెల్ ఆధ్వర్యంలో... ఉచిత దంత సంరక్షణ శిబిరం

## ప్రిన్సిపల్ మంజుల...




**కల్హేర్/ నారాయణఖేడ్ 24. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నారీ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ వారి సౌజన్యంతో ఉచిత దంత శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రముఖ సామాజిక నారి నియోజకవర్గం లో ప్రముఖ సామాజిక నారి సామాజిక సేవా మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ లో కార్యక్రమంలో భాగంగా ఫ్రీ డెంటల్ హెల్త్ చెకప్ ప్రోగ్రామ్ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్, న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డా. శిరీష గారు విద్యార్థినులకు దంత ఆరోగ్య ప్రాముఖ్యతపై విలువైన అవగాహన కల్పించి, ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినులు తమ దంత ఆరోగ్యాన్ని ఎలా సంరక్షించుకోవాలో స్పష్టమైన మార్గదర్శనం అందించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన దంత వైద్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మేడం, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్, నారీ సెల్ డైరెక్టర్ శ్వేత గారు, బెస్ట్ నారీ మధుర గారు, ఉపాధ్యాయ బ ృందం, సహకరించిన ప్రతి ఒక్కరికీ హ ృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము.

# జహీరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఆత్మీయ సత్కార సభ





## నూతన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులకు సత్కారించిన హరీష్ రావు

**జహీరాబాద్, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ నియోజకవర్గంలో జరిగిన బిఆర్ఎస్ సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ల యొక్క ఆత్మీయ సత్కారం సభలో సంబంధించిన మండలాలు మరియు గ్రామాల యొక్క నూతనంగా ఏర్పడిన పాలక వర్గానికి మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథులుగా హాజరైనారు. జహీరాబాద్ అసెంబ్లీ శాసన సభ సభ్యులు కొనింటి మాణిక్ రావు, శివకుమార్, నామా రవి కిరణ్, జహీరాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ మొగుడంపల్లి, కోహీర్, న్యాల్కల్, ఝరా సంగం, జహీరాబాద్ మండల అధ్యక్షులు నాయకులు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియచేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి గత రెండు సంవత్స రాలు గడిచిన అభివృద్ధి శూన్యం. గత మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో 50కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేస్తే వాటిని మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వెనక్కి తీసుకెళ్లారని అన్నారు. జహీరాబాద్ లోని హుగ్గెలి చౌరస్థలో మహాత్మా బసవేశ్వరుని విగ్రహ నిర్మాణానికి నిధులు మేము మంజూరు చేస్తే దాని ఆవిష్కరణ మాత్రం రేవంత్ రెడ్డి చేసారని అలాగే రైల్వే బ్రిడ్జి దగ్గర ఫ్లైఓవర్ కి నిధులు మంజూరు చేసి మేము పని పూర్తి చేయిస్తే దానిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఫ్లైఓవర్ పనులు పూర్తి చేశామని చెప్పు కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలను మోసం చేసారని కనుక ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వా నికి బుద్ధి చెప్తారని రాబోయే రెండు సంవత్సరాల తరువాత వచ్చేది మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే అని జహీరాబాద్ లో జరిగిన ఆత్మీయ సత్కార సభలో అన్నారు.